వెళ్లిరా గౌరమ్మ.. వెళ్లి రావమ్మా..

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో గురువారం సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. ఉదయం నుంచి మహిళలు బతుకమ్మలను పేర్చడంలో నిమగ్నమయ్యారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ప్రధాన కూడళ్ల వద్ద పెట్టి ఆడిపాడారు. తొమ్మిదిరోజులపాటు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు వెళ్లిరా..గౌరమ్మ వెళ్లిరా అంటూ..చెరువు, కుంటలు, వాగుల్లో నిమజ్జనం చేశారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఏర్పాట్లు చేశారు. పలు గ్రామాల్లో ప్రత్యేక ఆకారాల్లో ఏర్పాటు చేసిన బతకమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి అద్దంపట్టే పండుగ బతుకమ్మ అని, పండుగలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పలువురు పేర్కొన్నారు. పల్లెల్లోని ప్రధాన కూడళ్లు, చెరువులు, కుంట కట్టలపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో డీజే పాటల నడుమ బతుకమ్మ ఆడిపాడారు. వేడుకల్లో చిన్నాపెద్దా తేడా లేకుండా అందరూ పాల్గొన్నారు. అక్కడక్కడ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సంబురాల్లో మునిగితేలారు. ఆఫ్రికాలోని జోహన్‌బర్గ్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, అమెరికాలో తెలుగు రాష్ట్రాలతోపాటు కరీంనగర్‌కు చెందిన మహిళలు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.


హుజూరాబాద్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


చొప్పదండి పట్టణంలో...


జమ్మికుంట: శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు తదితరులు


జమ్మికుంట: కొత్తపల్లిలో వొడితెల ప్రణవ్, వైస్ చైర్‌పర్సన్ స్వప్న తదితరులు


మానకొండూర్ చెరువు కట్ట వద్ద బతుకమ్మలతో మహిళలు


మానకొండూర్‌లో...


తిమ్మాపూర్‌లోని శ్రీహోమ్స్ కాలనీలో...


మానకొండూర్‌లో వాయినాలు ఇచ్చుకుంటున్న మహిళలు


శంకరపట్నంలో...


రామడుగు: షానగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


రామడుగు: వెదిర గ్రామ గణేశ్‌నగర్ దేవాలయంలో..


శంకరపట్నం: కాచాపూర్‌లో..


మానకొండూర్ చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న మహిళ


తిమ్మాపూర్: రామకృష్ణకాలనీ ఉపజ్ఞ హోమ్స్‌లో...


తిమ్మాపూర్: రేణికుంట గ్రామంలో...


హుజూరాబాద్‌లో నెత్తిన బతుకమ్మతో వొడితెల ప్రణవ్


జమ్మికుంట కళాశాల మైదానంలో వర్షం నీరు


శంకరపట్నం: తాడికల్‌లో సద్దుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు


శంకరపట్నం: వర్షంలోనే బతుకమ్మ ఆడుతున్న మహిళలు


గన్నేరువరంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ఆఫ్రికాలోని జోహన్‌బర్గ్‌లో బతుకమ్మవేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తదితరులు

క్లుప్తంగా

ఎల్‌ఎండీ గేట్లు మూసివేత

తిమ్మాపూర్: దిగువ మానేరు జలాశయం గేట్లను అధికారులు గురువారం మూసివేశారు. ఆదివారం రెండు గేట్లు 1.5 అడుగుల మేర ఎత్తి 5వేల క్యూసెక్కుల నీటిని దిగువనకు విడుదల చేశారు. కాకతీయ కాలువ ద్వారా మరో 5వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. గురువారం ఉదయం రిజర్వాయర్‌లోకి ఇన్‌ఫ్లో తగ్గడంతో మధ్యాహ్నం వరకు రెండు గేట్లను నిలిపివేశారు. ప్రస్తుతం 3,630 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోందని, మోయతుమ్మెద వాగు ద్వారా 1500 క్యూసెక్కులు, మిడ్ మానేరు ద్వారా 2,130 క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. కాకతీయ కాలువ ద్వారా 4000 క్యూసెక్కులు మిషన్‌భగీరథ, కరీంనగర్ తాగు నీటి అవసరాలకు మరో 280 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో వెళ్తోందని ఈఈ నాగభూషణం ఏఈ వంశీ తెలిపారు. ప్రస్తుతం ఎల్‌ఎండీలో 24.034 టీఎంసీల సామర్థ్యానికి 24.034 టీఎంసీలు ఉన్నట్లు తెలిపారు.

పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

హుజూరాబాద్‌రూరల్: సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ప్రతి జిల్లాలో ఈహెచ్‌ఎస్ కింద రెండు వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి నగదు రహిత వైద్యం అందించాలన్నారు. కమ్యూటేషన్ రికవరీని 15 నుంచి 12 సంవత్సరాలకు తగ్గించాలని, ఐదు డీఏలను వెంటనే చెల్లించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు సీతారాం, అశోక్, జిల్లా గౌరవ అధ్యక్షుడు నాగభూషణాచారి, కోశాధికారి తిర్మలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య, సయ్యద్ మునురుద్దీన్, ప్రభాకర్ రెడ్డి, చంద్రయ్య, రామస్వామి ప్రకాశ్, హుజూ రాబాద్ అధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, కోశాధికారి వీరస్వామి ఉన్నారు.


జమ్మికుంట: దుర్గామాతను దర్శించుకుంటున్న టౌన్ సీఐ వరగంటి రవి, నాయకులు

ప్రత్యేక అలంకరణ, పూజలు

జమ్మికుంట: దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని ఆయా మండపాల్లో నెలకొల్పిన దుర్గామాతకు ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించారు. గణేశ్‌నగర్‌లోని హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారు దుర్గామాత అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. టౌన్ సీఐ వరంగంటి రవి, సీనియర్ నాయకులు దేశినికోటి, సాయిని రవి, కౌన్సిలర్లు బొంగోని వీరన్న, పానగంటి మల్లయ్య, రాము, దేశిని రాధ సదానందం, రాజయ్య భక్తులు దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పట్టణంలోని 24 వార్డులో బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేశ్‌ఠాగూర్, పట్టణ కార్యదర్శి రాకేశ్ ఠాగూర్ ఆధ్వర్యంలో దుర్గామాత మండపంలో కన్య పూజ కార్యక్రమం నిర్వహించారు. 12 సంవత్సరాలలోపు ఆడపిల్లలను పూజించి ఆశీర్వాదం తీసుకొని కానుకలు అందించారు. బాలికల్లో దుర్గాదేవి కొలువై ఉంటుందని నమ్మకం.


మానకొండూర్: మద్దికుంటలో..

మానకొండూర్: మండలంలోని మద్దికుంట గ్రామంలో దేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా మండపాల్లో కొలువుదీరిన అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి భక్తులు ప్రత్యేకాలంకరణ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

కాటమయ్య సేఫ్టీ కిట్లు పంపిణీ

చొప్పదండి: బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు కాటమయ్య సేఫ్టీ కిట్లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం గీత కార్మికులకు చొప్పదండిలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జీవన విధానంలో కులవ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉందని, గీత కార్మికుల వృత్తి ప్రమాదకరమని, గౌడ కులస్తులను కాపాడేందుకు కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండ్ శ్రీనివాసరావు, పూర్ణ, అశోక్, నవీన్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ముద్దం మహేశ్ గౌడ్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, ముద్దం తిరుపతిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.


కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యం

నియామకం

గన్నేరువరం: మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా మైలారం గ్రామానికి చెందిన పురంశెట్టి బాలయ్య నియామకమయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని బాలయ్య తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు చల్లా హరిశంకర్, గంప వెంకన్న, బొడ్డు సునీల్, కటకం తిరుపతి, గొంటి సంతోష్, మార్గం కనుకయ్య, తోట పర్శరాములు, వరాల పర్శరాములు, మార్గం మల్లేశం, కొట్టె నర్సయ్యలు బాలయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.


బాలయ్య

ఉద్యమకారుల కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా శ్రీనివాస్

శంకరపట్నం: తెలంగాణ ఉద్యమకారుల కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా శ మండలంలోని కరీంపేట గ్రామానికి చెందిన రాసమల్ల శ్రీనివాస్‌ను నియమించినట్లు జిల్లా చైర్మన్ కనకం కుమార్ తెలిపారు. రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు నియమించామని పేర్కొన్నారు. ఈసందర్భంగా రాసమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఉద్యమకారులను బలోపేతం చేసేందుకు పాటుపడతానని అన్నారు.


శ్రీనివాస్

ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ : ఇద్దరికి గాయాలు

శంకరపట్నం: మండలంలోని తాడికల్‌లో గురువారం రాత్రి ఆర్టీసీ బస్సు–బైక్ ఢీకొన్నాయి. గ్రామస్తుల వివరాలు.. హుజూరాబాద్ డిపోబస్సు నిజామాబాద్ నుంచి హుజూరాబాద్ వెళ్తుండగా తాడికల్ వద్ద గ్రామానికి చెందిన రాణవేని రమేశ్, వేముల క్రాంతి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా బస్సు ఢీకొట్టింది. ఇద్దరు గాయపడగా ఆస్పత్రికి తరలించారు. మండలంలోని వంకాయగూడెంలో నడుచుకుంటూ వెళ్తున్న సతీశ్‌ను తాడికల్ గ్రామానికి చెందిన మహేందర్‌రెడ్డి బైక్‌తో ఢీకొట్టాడు. సతీశ్‌కు గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

హుజూరాబాద్‌రూరల్: సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు టౌన్ సీఐ తిరుమల్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో విస్తృత తనిఖీలు చేశారు. లాడ్జీలు, పట్టణంలోకి కొత్తగా వచ్చిన వ్యక్తుల నివాస ప్రాంతాల వద్దకు వెళ్లి వివరాలు సేకరించారు. పండుగ సందర్భంగా పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నామని సీఐ తెలిపారు.


తిమ్మాపూర్‌లో బతుకమ్మతో గృహిణి


శంకరపట్నం: కాచాపూర్‌లో తల్లీ,కూతురు


చిగురుమామిడి: అరకాలపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


అమెరికాలోని అట్లాంటాలో...


రామడుగు: వేడుకల్లో మాజీ జెడ్పీటీసీ వీర్ల కవిత, మాజీ సర్పంచ్ సరోజన